రక్తి-విరక్తి

'అమరేంద్ర'

అవునా! అడుగులు తాకితేనే అరోగ్యానికి దోహదమట! బాగుంటే నాకు తెలియదుగాని, ఈ సంగతిమాత్రం నాకు బాగా తెలుసు. తొందర తొందరగా సుందరరావు టికెట్టు కొనుక్కుని ఇంగ్లీషు ఫిలుముకివచ్చి సీటులో కూర్చున్నాడు. ఎప్పుడూ చూడని గోడలమీదజొమ్మలకి కళ్లు అప్పగించాడు. అయిదు నిమిషాలయింతో లేదో, తన కాళ్ల మీద ఏదో బరువుగా తోచగానే గబాలున కళ్ళెత్తి చూచాడు. మొట్టమొదట కనిపించిందిఆకుపచ్చనిగౌను. తరువాతవచ్చిందిసువాసన మరుక్షణంలో వినిపించిందిగన్నటి గొంతులో "వెరీకూల్!." అప్రయత్నంగా ఇంగ్లీషులో అని వేగాడు సురేంద్రవాలేదు. అని అవును, ఏముంది దీంట్లో ఫరవాలేదే! తొందరలో ఒత్తిడిలో ఎదో ఆంగ్లో ఇండియను అబల ఎత్తు మడమల బూటుతో తన పాదాన్ని తొక్కితే కొంప మునిగిపోయిందా?

ఆమెవచ్చి సరిగ్గా తనపక్కనే కూర్చున్నది. ఆమెచేతి రంగులో బంగారపు గాజులరంగుకనబడకుండా కలిసిపోయింది. ఆమె చెంపలలో పాడని గులాబులు చిగిరించినట్లనిపించింది. ఆమె పెదవుల కొంపు సంధ్యారాగాన్ని స్మరణకి తెచ్చింది. కాని అతనికి లిప్‌స్టిక్ మాటే గుర్తుకి రాలేదు. ఆమెజుట్టు గబురుగా, వొంకెలుగా లేలేత లలేలుగా గంతులు వేస్తోంది. సుందరరావు ఆమెకేసి చూసిన క్షణంలో ఆమె చూపులూ ఎదురుకొచ్చి పలకరించినయ్, ఆకంటిచూపు సుందరరావు మనసున మూలమూలలా తాకింది. కోలను అలలలోకి తొంగిచూచే చంద్రుని వెన్నెలలాగా! ఇంకా ఆమె ముఖంలో, చేసినదానిని మన్నించమంటున్న భావమే కనబడుతోంది. సుందరరావుకి ఎల్లాగైనా పలకరించాలని ఉబలాటం తన్నుతోంది లోపల. కాని ఏమని పలకరించాలి? నలుగైపులా చూశాడు. జనంలో యువతులతో కలిసి సినిమాకి వచ్చిన మిలిటరీవాళ్లు సరసపల్లాపాలలో మునిగి తేలుతున్నారు. ఇంకా ఆట మొదలుపెట్టేందుకు

ఇనుపలో ఏదో అపురూపమైన అందం. ప్రతి మురీ అతని కళ్లకి మెరుపు ఫింగు గానో, ఇంద్ర ధనస్సుగానో కనపడుతూంటుంది. కాని దీనిని చూడగానే అతనికి కళ్ళ, అతిమాతమైన జగత్తులో అడుగుపెట్టిన ట్లనిపించింది: ఇప్పుడు అతడు మరి మనుష్య ప్రపంచంలోనా నివసించేది?

త్రాగటం ముగించి తిరుగవ్వుతో అన్నాడు "వెరీ కయిండ్ ఆఫ్ యూ!" అని. సుందరరావు బదులు చెప్పాడు "స్వీకరించినందుకు అభివందనాలు" అని. ఇంతలో గంట మోగింది. ఫిలిము నడుస్తుంటే ఎల్లా మాట్లాడటం? వాళ్ల పొమ్మంతా పోయినట్లు పక్కవాళ్లంతా చూపులతో పొడిచి వేయరూ? అంటుకని అర్థంలేని ప్రశ్న వేశాడు "కీతా! ఇది మంచి ఫిలిమేనాళ్లు" "అనే విన్నాను" ఇంతలో కొంప మునిగిపోయినట్లు మురీలో న్యాయం.

కొంతసేపు గడిచింది. ఇంకా అడుగు ఫిలిము మొదలు కాలేదు కీతా తత్వరంగా చూస్తోంది యుద్ధచిత్రాన్ని. సుందరావుకి చూడాలనిపుంది కాని మనసు ఎక్కడికోపోతుంది. ఎన్నో ఆలోచనలు ఊహలు, కలలు, ఒకదానివెంట ఒకటి తరుముకుంటూ వస్తున్నయ్. పక్షియా గ్రాకువనాల నీడలలో చూతోత్పుష్పాలుగా తానూ కీతా! మరుక్షణంలో ఇటలీలో స్వర్గశిఖరాన బియాట్రిసుతో డాంటేలాగా తానూ కీతా! నందనోద్యానంలో మందారాల నీడలలో తనూ కీతా! తనని అందరూ వెలివేస్తారు. తనూ కీతా అందరినీ వెలివేసి లెక్కలు కట్టుకొని దిక్కుల కొనలలో కెగిరిపోవాలిఅప్పుడు.

ఉలిక్కిపడి చూసేసరికి సినిమాశకళ మొదలయి ఎంతోసేపయింది. కీతా తల నూనె ఘుమాయింపుకి పరవశుడయాడు. కుర్చీమీద వాల్చిన తనచేతిని తాకుతూ చేతిమీద రీతాచేయి. మల్లెలకన్నా చల్లగా మెత్తగా ఉంది. సుందర్రావులో పట్టలేని ఆనందం పరవడి తొక్కుతోంది. రీతాని చూచినప్పటినుంచీఅతనికిమరుమరుచిత్రాంగదకు చెప్పినమాటలు మళ్లీమళ్లీ వినబడుతున్నయ్. జీవితంలో ఒక శుభక్షణంలో

స్త్రీకి తాను స్త్రీనని, పురుషుడికి తాను పురుషుడినని తెలుస్తుంది. అంతవరకూ వాళ్లు మనుష్యుల పేరుతో తిరిగే మట్టిబొమ్మలు. ఆ క్షణంలో మాత్రం అత్యద్భుతమైన అనుభవంవచ్చి ఆవహిస్తుంది. రీతా తనకాలిని తొక్కిన క్షణంలో తన చేతిమీద రీతా చెయ్యి నిస్సంకోచంగా వాలివున్నదని గ్రహించిన క్షణంలో సుందరరావు నుంచెలలో ఏదో అలజడి, ఇన్నాళ్లనుంచీ తెలియని తపన ఎరుగని తలపులూ!

ఇంటర్వల్ రాగానే ప్రాణం లేచి వచ్చింది. ఇందాకటినుంచీ మనకి చీకటి గుసుగుసలుగా దాగుడుమూతలాడుకున్న రీతా బల్బుల వెలుగులో తళుక్కుమన్నది. ఇంతవరకూ తను ఫిలిమంతా చూసినట్లుగా అన్నాడు "ఇంతవరకూ చాలాబాగుంది." రీత కృతకలిపింది "అద్భుతంగా వున్నది." వెలుగులో ఈ అయిదునిమిషాలూ ఇట్టే గడిచిపోతయ్. మళ్లీ ఫిలిమువచ్చి ఆర్డు పడుతుంది. చూసినకొద్దీ రీతా రూపం అతనిమనసంతలోనూ నిండిపోయింది, సరోవరంలోనిండిపోయేనీలాకాశంలాగా!

సరిగా సమయానికివచ్చాడు గరమ్ కుర్రాడు. ఈ సారి రీతీని అడగకుండానే రెండు కప్పులు తీసుకున్నాడు. కొంచెం బెట్టుచేసింది కాని రీతా, లోపల తాగాలనే ఉబలాటంతోనే అందుకుంది కప్పు. పొగలు చిమ్ముతోంది. చక్కనివాసన "బాగుంది" అందిరీతా. సుందర్రావుచాలా బాగుంది అన్నాడు. పక్కపక్కన కూర్చుని తాగుతూన్న ఇద్దరి కప్పుల లోంచి వచ్చే పొగ కొంతే ఎత్తుదాకా విడివిడిగా ఎగసి, వింతవింతగా పెనవేసుకొని మెలికలు తిరుగుతూ ఎగిరిపోతుంది. ఘటుక్కున తోచింది అతనికి తమరి శరీరాలలోంచి వచ్చేవాంఛలు, ఆశలు ఈ పొగలాగా పెనవేసుకుపోతే! గబుక్కున దీపం మారిపోయింది. రీత ముఖం అలికి పేసినట్లుంది. ఒక్కసారి వెలుగులోంచి చీకటిలోకివచ్చేసరికి కళ్లు చెడిపోయినయ్ ఎంతోకాలంనుంచి బాధపడుతున్నవాడిలాగా పెద్ద మాలు వచ్చింది. రీతా సినిమాలో మునిగిపోయింది ఇరతానో?

మనస్సు మళ్లీ విచ్చలవిడిగా పరిగెత్తుకుపోతోంది. లోకానికి దూరంగా, ప్రకృతి సౌందర్యమంతా నిండితొణకే ఏ ఉద్యానవనంలోనో తానూ రీతా కలిసి 'కాలానికి కళ్లెం' వేస్తే...రీతా కళ్లలోని మదిరని తుదిలేకుండా గ్రోలిమత్తెక్కి నక్షత్రమండలంలో పాలబాలలో రీతితో పరుగులుతీస్తూ...తను ఆగకుండా పరుగులుతీసే పవనమైతే, రీతా పరిమళమైపోతే ఒకరిలో ఒకరులీనమై జగత్తంతా విహరిస్తే.....

ఏమిటిది వీపుమీద? కొద్ది విశ్రాంతిగా కూర్చునేందుకు సుందర్ కుర్చీమీదుగా రీతా జాపివచెయ్యి. ఉలికిపడిలేచే సరికి అతనిమెడకి చల్లగా తగిలింది. మెల్లిగా కళ్లెత్తిచూశాడు. తనూ అప్రయత్నంగా పనిపట్లు తెరవైపుకిదూస్తూరీతాకుర్చీవైపుకి చేయిజాపాడు. అక్షణంలో సుందరరావుకి అనిపించింది నందనవనంలో మందార తరువుల నీడలలో తిరుగుతున్నట్లు.

తను ఎక్కడవున్నదీ ఏ సినిమాకి వచ్చిందీ స్పృహలోలేదు రీతా ఒక్కటే బొంగరంలాగా తిరుగుతోంది. సుందర్ ప్రతివరంలోనూ రీతా. సుందర్ చైతన్యమంతారీతా!

అయిపోయింది సినిమా. అప్పుడే? వినబడే దేమిటి? "God Save....." ఎంతో వినయంతో రీతా లేచినిలచిఉంది. అనుకోకుండానే అతనికాళ్లు బైటికి నడిచినయ్. రీతా వస్తుందేమోనని ఎదురుచూస్తూ నిలబడ్డాడుబైట. ఇంకోన్నే హీరుడువచ్చి నీవుమీదచరిచి "ఎవరికోసం? వస్తున్నావా పోస్టలుకి?" అని అడిగాడు. "ఎవరి కోసమూలేదు వస్తున్నాను." అంటూ సుందర్రావు అడుగులు వేశాడు.

దోపపాడుగునా మనసు మనసులో లేదు. తోడునడుస్తున్న మిత్రుడు సిలిమును గురించిన కబుర్లతో తోముకున్నాడు. అడుగులుడుతున్నయ్. సుందర్రావు మనస్సులో ఎంతో నిస్పృహ. జగత్తులో సుఖమనేది స్వప్నం. సుఖం ఊహాకపాగరంలో పచ్చటిలంక. అప్రయత్నంగా నైరాగ్యం వస్తోంది. వద్దన్నా వచ్చి అలుముకుంటున్నది. వచ్చేసరికి మెస్ మూసేశారు. నెంటనే గదిలోంచి చాప తెచ్చుకుని డాబామీద ఒంటరి చోట మేనువాల్చాడు. తళతళ మెరిసే ఆకాశం. కళ్లు మిరుమిట్లు. గొలిపే నక్షత్రమొకటి ఆచివరినుంచి దూసుకుంటూ వచ్చింది. ఆవేగంలోవచ్చి తనముందెనీ చీల్చివేస్తుందేమో ననిపించింది. క్షణంలో మాయమైపోయింది. ఎంత వెదికినా కనబడకుండా. అమాంతంగా రీతా గుర్తుకి వచ్చింది. ఇంతేనా రీతాకూడా?

మనసు బాగుండక మర్నాడుకూడా సినిమాకి దోవపట్టాడు. హాలుముందు పేవుమెంటుమీద చూస్తుండగా సుందరరావుకి మూర్ఛవచ్చినంతపని అయింది. కాళ్లకింద రోడ్డు పాతాళందాకా అణగారి పోతున్నట్లుంది. నమ్మమని ఎదురుతిరిగే కళ్లతో చూశాడు. ఆ మిలిటరివాడితో చేతులు కలిపి సల్లాపాలాడుతూ నడుస్తున్న ఆయువతి ఎవరు? రీతా పోలికలున్నయ్. ఉఁహుఁ. అంత సులభమా? వుందా రీతాలో? ఎంత సౌమ్యంగా గంభీరంగా...అనుకుంటుండగానే ఎదురై "హాయ్" అంది వాడిచేతికి చెయ్యి పెనవేసుకుని కిస్సలేక. ఏమీ అనలేదు. సుందర్ నిలువునా నీరైపోయాడు. రాత్రి అంతా తన ఆలోచనలలో నక్షత్రంలాగా మెరసిన రీతా. తన జీవితాన్నంతా అంకితం చేద్దామనుకున్న రీతా!

ఇంకేముంది బ్రహ్మచారి కృద్ధుడై వారిద్వేషంతో దగ్ధమైపోయాడు. పెళ్లి ఊసు దాటిపోయింది. పిల్లని అడిగినా ఇచ్చేవాళ్లులేరు. సుందర్రావు ఇప్పటికీకూడా ఎవరైనా ప్రేమిమాట ఎత్తితే చాలు. రీతాని తలుచుకుని కుమిలిపోతాడు. కాని ఆనాటిరాత్రి రీతి మటుకు అతనికి జన్మ జన్మకీ మరపురాదు. ఆ స్వప్నమూర్తికే అతని బ్రతుకంతా తాజ్ మహాల్!

అసలు తనేమిటి, రీతాని ప్రేమించటమేమిటి? తనంతటి తీవ్రజాతీయవాది మనసులో ఒక ఆంగ్లో ఇండియన్ యువతికి చోటిచ్చటమేమిటి? ఏమిటో! అసలు రీతా అనే యువతి ఉందా అనేది మొదటిప్రశ్న! సుందర్రావులో. యావదం పెల్లునలై పొంగిన దినాలలో క్షణకాలం గంతులేసిన వింత బుర్బుదమేమో? అవును. రీతా అందమైన ఆంగ్లోఇండియన్ యువతి. కాని ఆనాటిరాత్రి సుందరరావు నందనవనాలలోకి ఊయలూపిన రీతామాత్రం అద్భుతమైన స్వప్నమే! గట్టిగా నిలదీసి సుందరరావు రీతా అందాన్ని గురించి నిగ్గదీస్తే అంటాడు "అచలు స్త్రీ అనేదే స్వప్నం. కాదు రెండు స్వప్నాలు. స్త్రీసగం సృష్టికర్త స్వప్నం, సగం పురుషుడి స్వప్నం!"

ఉత్తరాలు

భారతభూమికోరే కోరిక!

భారతమాతమూపిన రాజభక్తి కామెకు బహుమానము కావలెనని కొందరంటారు. ఈ చిన్నచిన్న హక్కులకోసము, ఈకొద్ది స్వాతంత్ర్యముకోసము ఆమె తన కుమార్తల రక్తముతోను, కుమారుల కన్నీటి ధారలతోను దేశమాతదలుచుకోలేదు. సామ్రాజ్యములో తదితర జాతులతోపాటు న్యాయమును పొందవలెనని ఆమె కోరుతూన్నది. యుద్ధమునకు (గ్రేట్‌వార్) ముందు భారతదేశము కోరినదిదే! యుద్ధములో కోరుతూన, దీ ఇదే! యుద్ధము తరువాత కోరబోయేదీ ఇదే! కాని ఈన్యాయము బహుమానరూపకములో నుండవలెనని భారతభూమి కోరుటలేదు. హక్కుగా నుండవలెనని కోరుతున్నది. దానిని గూర్చి మాత్ర మెవరును పొరపాటు పడగూడదు.

—ఆనీబిసెంటు.

* * *

ఏపద్యమున కాపద్యమే

శతక కవులు సామాన్యముగ భావాక్షేపము గలుగునపుడు భావార్థమును వ్యక్తము చేయుటకు పద్యములను వ్రాయుచు శతకమాలికలను కూర్చుందురు. శతకమాలయందలి భావకుసుమములురమ్యముగ నున్నను భావానుసంధానమునందు కళనైపుణ్యము గోచరము గాకుండును. విషయార్థ విస్ఫురణమునందు పూర్వాపర సందర్భములు కొన్నిసమయములందు తక్కువగ నుండును. ఏ పద్యమున కా పద్యమే భావార్థమును దెలుపుచుండును. ముఖ్యముగ నిది నీతి శతకములందు స్పష్టముగ గనిపించుచుండును.

—కాశీనాథుని నాగేశ్వరరావు.

* * *

ఏకాదశినాడు తాంబూలచర్వణం

యీమధ్య భాచార్య పీఠస్థులు గోపీకృష్ణోపాసకులు. వారికి బదయాజాతికాకయింకా అనేక శూద్రజాతివారుకూడా శిష్యులైయున్నారు. యీమధ్య భాచార్యుల పీఠముగాక హితిహరివంశాచార్యులని ఈ దేశపు బ్రాహ్మణులు రాధాకృష్ణోపాసన చేసి బృందావనములో ఒక పీఠమును ఏర్పరచుకొని అనేక శూద్రజాతి జనులను శిష్యులుగా యేర్పరచుకొని వారికి తులసీమణిధారణచేసి ఆచారవ్యవహారాలు నియమించి ఉన్నాడు. యీపీఠస్థుని వంశస్థులకు ఏకాదశినాడు తాంబూల చర్వణము చేయడానికి శ్రీకృష్ణమూర్తి అనుజ్ఞ ఇచ్చి ఉన్నాడని అవశ్యకముగా అతని శిష్యజనులన్నూ ఏకాదశినాడు అద్యాపి తాంబూల చర్వణము చేయుచూ వుంచున్నారు.

—ఏనుగుల వీరాస్వామయ్య.

సైకిల్సు కంట్రోలు

నుంచి రాజమండ్రిలో యికముందు సైకిల్సు విక్రయం పెర్మిటులద్వారా జరుగును; కావున సైకిల్సు కావలసినవారు సివిలు సప్లయిసు డిప్టీ కంట్రోలరు జనరలుగారికి దరఖాస్తులు పంపుకోవలెను. వారిని స్వయంగా చూడవలదని కోరుచున్నాము.

వి. రామకృష్ణగారు, వృత్తివిద్యలు

నేనిది పరిశ్రమ లభిస్తుంది కావు, పరిశ్రమ లభిస్తుంది కానిది జనం సౌఖ్యం పొందలేరని తెలియచెప్పిరి.

పెదవులు పొక్కులు, గజ్జిమీద అలర్జీవాళ్లకి మీకు మోక్షమనేవారికి

జాంబక్ మంట, పోట్లు అంతమొందించును

జాంబక్ అట్టి ఉపశాంతి నిచ్చుచుండగా ఇంతమంది మనుష్యులు, పెదవుల పొక్కులచే, మంటలచే, దురదలచే, తేదిత్రేపేపంగి చర్మవ్యాధులచే బాధపడుట చాల ఆశ్చర్యముగా నున్నది. జాంబక్‌లోని మహిమలికల మూలికలు మీ చర్మములోనికి త్వరగా యింకును. ఈ విధముగా చర్మమును కాపాడి, ఆరోగ్యమును చేకూర్చును. ఎంతోల్లనవగా కూడిపోవుచున్న మాతృత్వపీడికి దేహములో ఎండిపోయిన, ప్రకృతి సిద్ధమైన మూలికలను జాంబక్ చేకూర్చుచున్నది.

ఏజంట్లు:—మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.

ZAM-BUK

ఇందు జంతువుల క్రొవ్వు లేదు.

హరనాథ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్

మాన్యుఫాక్చరర్సు:—

ది పంజాబ్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్ కంపెనీ, లాహోరు.

మద్రాసు, వైజాం, మైసూరు, రాష్ట్రములకు

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:—

ది కుసుమ హరనాథ్ యింజనీరింగు కంపెనీ

బెజవాడ.

ప్రొప్రయిటరు:—చుండూరి సీతారామయ్య,

షోరూములు:—బెజవాడ ఆఫ్రికన్‌పాపు, బిల్డింగులలో



మీరు కొండలకు వెళ్లలేకపోతే...

దానికి బదులు

వింకోలా

మీకు మంచి ఆరోగ్యదాయకంగా వుంటుంది. అది విటమినులు కలిసిన ఆదర్శప్రాయమగు టానిక్కు.

SPW

STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA

మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు, 114, వైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

అద్దకము వస్తువులు

రాణీ బ్రదర్స్, మధుర

టర్కీ రెడ్ ఆయిల్ | బ్రిస్తాల్ సోప్
మోనోపిల్ ఆయిల్ | మోనోపిల్ సోప్

నూలు, బట్టలకు రంగువేయుటకు ప్రింటింగుకు శ్రేష్ఠమైనవి.

డిస్ట్రిబ్యూటరు:

ఆర్. ఏ. సుబ్బరాం,

రామనాడ్ రోడ్ : : : : : : మధుర.

అమ్మకం యేజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయుడు

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది, దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారగలవు గనపరమప్రమాణములుగ నెంచరాదు,]

ఏప్రిలు 9-వ తేది మొదలు 15-వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి, (మీనం 14 నుండి మేషం), కుజుడు (కుంభం) బుధుడు (వృత్తి) (మేషం 14 నుండి మీనం). గురువు (సింహం) శుక్రుడు (మేషం) శని రాహువులు (మిథునం) 9 శని చంద్ర 14 గురు చంద్ర (కోణస్థితి). 12 రవిచంద్ర, బుధచంద్ర శుక్రచంద్ర 15 రవి శుక్ర (ఏకాశంస్థితి) 10 గురుచంద్ర (అభిముఖం)

ధరలు

వస్త్రత్తి (జరిల్లా) నూలు, వస్త్రాలు

త్వరలో స్పెక్యులేషన్ మార్పు తీవ్రంగాయుండే సూచనలున్నవి. జాగ్రత్త అవసరం. 14 నుండి క్రమేణా ధర అభివృద్ధి పొందుతుంది. నూలు, వస్త్రాలు నిలచియుంటవి.

వెండి - బంగారాలు

11 వరకూ చలామణి మందం. 12నుండి క్రమేణా ధర హెచ్చుతుంది.

వాటాలు

టీ, రబ్బరు యంత్రముల వాటాలు 11, 12 లో స్వల్పమందం. 9 14 అభివృద్ధి 10.12,15స్వల్పమందుచ్చంతో నిలకడ.

ధాన్యములు - ఆహార వస్తువులు

వరి, గోధుమలు కొంచెం తగ్గుతవి. నూనెలు కొంచెం తగ్గి మరల హెచ్చును. పేరుశనగలూ - అవిశెలూ వారాంతంలో వాయిదా అమ్మడం లాభకరం మధుర పదార్థములూ, మిర్చీ స్వల్పంగా హెచ్చుతవి.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 10 వరకూ అన్ని ప్రయత్నాలూ సాఫీగా సడుస్తై. 11-12 ల్లో అనుకోని ఆటంకాలు అనారోగ్యం కార్యక్రమానికి అడ్డు తగులుతవి. పట్టుదల చూపడంవల్ల వారాంతంలోపుగా ముగించ కలుగుతారు. వ్యాపారాల్లో జాగ్రత్త అవసరం. ప్రయాణం, పరిష్కారాలూ (11-23 ల్లోపల) జయప్రదం కాగలవు. ఋణబాధ హెచ్చుతుంది. దైవదర్శనం, గొప్పవారి పరిచయం జరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

ఈవారంలో వృత్తి ఉద్యమ సమాజాల్లో ముఖ్య కార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతుంది. విలాస విహారాలతో ఎక్కువ కాలం గడుస్తుంది. ఆరోగ్యం క్రిందటి వారంకన్నా మేలు. ప్రయాణం 9-10ల్లో ప్రయాణంలో కూడియున్నా లాభకరం. రాజకీయ కార్యాలు జనకబడినవి చాలా వరకూ ముగించ కలుగుతారు. ఆముష్మిక విచారం మనశ్శాంతిని కలిగిస్తుంది. వ్యాపారాలు నిలచియుంటవి.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు.)

ఈ వారంలో 9-10 ల్లో కొంత ఇబ్బందులు కలిగినా కుటుంబ ఆర్థిక, వ్యాపార పరిస్థితులు క్రిందటివారంకన్నా ఆశాజనకంగా యుంటవి. 9 బంధువులతో మనస్పర్థ. 10 ఇరుగు పొరుగువారితో కలహం కలిగే సూచనలున్నవి. ప్రయాణం పరిష్కారణ 13-14 ల్లో మిశ్రుల లాభకరం. 15 వ్యాపారంలో కలిగిన అవకాశం జారవిడుస్తారు. కోర్టు వ్యవహారం పరిష్కారాలు వాయిదాలు పడుతవి. ఉద్యోగ నౌకర్లల్లో కొంత జవాబుదారీ హెచ్చుతుంది.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, శ్లేష.)

ఈ వారంలో లాభంలేని వ్యాపారాలూ వృథా కాలయాపనా కలుగుతవి. ఇంట్లో ఆలుబిడ్డలకు 11-12 ల్లో ఆరోగ్యభంగం. 13-14 ల్లో మిత్రులూ, సమాజం, ఎక్కువకాలం తీసుకుంటారు ఉత్తర ప్రత్యుత్తరాలు ఎక్కువగా జరుపవలసి యుంటుంది. 15 కోర్టు వ్యవహార విజయం. నూతన యత్నాలాభం. మొత్తంమీద మంచివారి సహాయంతో కొన్ని చిక్కులువదలుతవి 9 శరీరాయాసం. 13 శుభవార్త.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో 9-10 ల్లో ప్రయాణ బాంధవ శుభకార్య ప్రస్తావన ప్రవేశాలూ కలుగుతవి. 11-12-13-14 ల్లో ఆరోగ్యభంగం కలుగుతుంది. కాని ఉద్యోగ నౌకరీలూ, వ్యక్తి వ్యాపారాలూ శ్రమతో సాగిస్తారు. పెండి, బంగారాల స్పెక్యులేషన్ మీకు యోగిస్తుంది. బంధువులతో విభేదాలు కలుగుతవి. ఆభరణాలకు, అలంకారాలకూ ఖర్చులు అవుతవి. 15 తృప్తి, వ్యాపారంలో లాభం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు. హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో త్వరపడి ముఖ్య కార్యక్రమం 13 సాయంత్రం లోపుగా ముగించడం అవసరం. 9-10 ల్లో ముఖ్య పరిష్కారాలకూ ప్రాతల ముగింపులకూ మేలు. 11-12-13 ప్రయాణం అవసరం కావచ్చు. బంధు మిత్రులను పిలువడానికి అధికారులను సంతర్పించే పనికి బాగా యుంటుంది. 14-15 ఆరోగ్య భంగం ఆకారణ విచారం, అక్కరకురాని ఆలోచనలూ కలుగుతవి. సంఘగౌరవం నూతన మిత్ర పరిచయం కలుగుతుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో తలపెట్టి ప్రారంభించిన కార్యాలన్నీ ఫలవంతం అవుతవి. ఘనకార్యం ఒకటి సాధించ కలుగుతారు. కళాపరిశ్రమలూ అక్కరకు వస్తవి. 9-10 ల్లో అసౌఖ్యం. 11-12-13 ల్లో పరిష్కారాలూ, ప్రాతల ముగింపులూ లాభకరం. 14-15 ప్రయాణం లాభిస్తుంది. విలాస విహారాలతో ఎక్కువకాలం గడుపుతారు. ఇంట్లో ప్రతికూల ప్రసంగాలు కలుగుతవి.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ)

ఈ వారంలో మీరంతలపెట్టిన కార్యాలు చివరకు సక్రమంగా ముగించ కలుగుతూ రు. వారాంతంలో చిన్నప్రయాణం, చుట్టాలను కలియడం కలుగుతవి. వ్యాపారాల్లో 11-12 ల్లో భాగస్తులతో తగాదాలూ, అనారోగ్యంవల్ల శ్రమ జరుగుతుంది. సమాజం మీ గౌరవాధ్యక్షతకు సహాయపడుతుంది. 13-14 కార్య వ్యవహారజయం 15 శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరా

ఈ వారంలో మీముఖ్య కార్యక్రమంలో 14 వరకూ అడుగుకొక్క అడ్డంకులు కలుగుతవి. వృత్తి ఉద్యమ నౌకరీల్లో విరామం, విశ్రాంతీ, కలుగవు. మీ బుద్ధి సునిశితమైనది. క్లిష్టమైన సమస్యలను పూరించ కలుగుతారు. ఆర్థికంగా కొన్ని చిక్కులు కలుగుతవి కాని సద్గుణాటకు సహాయం కలుగుతుంది. ప్రయాణం పరిష్కారాలూ 9-10-15 లాభకరం. కోర్టు వ్యవహారం 9-10 ల్లో జయప్రదం,

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1-2 పాదాలు)

ఈ వారంలో వృత్తి ఉద్యమ వ్యాపారాలు యథాతథంగా యుంటవి కుటుంబపరిస్థితులు మనస్పర్థలకు కొంత అలజడి కలిగించవచ్చు. ప్రయాణం ఆపుకుంటేనే మేలు. అకస్మాత్తుగా 14 15 ల్లో ఆరోగ్యభంగం బంధువులతో కలహాలూ కలుగవచ్చు. జాగ్రత్తగ యుండండి. పరిష్కారాలేమీ జరుగవు. ఉద్యోగ నౌకర్లల్లో పరివారితో కలహం. అర్థంలేని మార్పులనే యోచిస్తారు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈ వారంలో పరిస్థితులు క్రిందటి కన్నా కొంత మేలుగా యుంటవి. మితిత్రప్పి దేనిలోనూ పోవద్దు. పాతవ్యవహారాలు మనస్సునకు రావడం అందువల్ల వృథా యోచనలు కలుగుతవి. దైవచింత ఎక్కువగా కలుగుతుంది. ఇష్టవలసిన వారు డబ్బు ఇవ్వరు. భాగస్తులవల్ల వ్యాపారం లాభం కలుగుతుంది. మిత్రులు ఆనందం కలిగిస్తారు. భార్యకు ఆరోగ్యం తగ్గుతుంది.

మీనం (పూర్వభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో అవసర ప్రయాణాలూ, ఇంట్లో కలహాలూ, శత్రుబాధా ఎక్కువగా యుంటవి. కష్టస్థితిలోకూడా పరోపకారం మరువరు. కాని తలపెట్టింది నెరవేరకపోవడంవల్ల మాట తిప్పవలసి యుంటుంది. ఇతరులకు హామీగా యుండడం కాని, అనవసర వ్యవహారాలు గాని, స్పెక్యులేషన్ కిట్టల్లో పోకోయం కాని వద్దు. ఉద్యోగ నౌకర్లల్లో మార్పులేమీ యుండవు. ప్రయాణం 11-12 లాభకరం.